క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

వీరపునాయునిపల్లి: ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు మండలంలోని యన్ పాలగిరి గ్రామానికి రానున్నట్లు రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి తెలిపారు. టీడీపీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరనున్న ఈ కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నట్లు తెలియజేశారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం మీదుగా ప్రొద్దుటూరుకు అక్రమంగా మద్యం తరలిస్తుండగా మంగళ రమేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 18 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు. నంద్యాల జిల్లాలోని ఉయ్యాలవాడ మండలంలో రూపనగుడి గ్రామానికి చెందిన మంగళ రమేష్ అనే వ్యక్తి హైదరాబాదు నుంచి రైలులో దిగి ప్రొద్దుటూరుకి రహస్యంగా హర్యాన రాష్ట్రానికి చెందిన మద్యం బాటిళ్లు 18 తీసుకుని పోతుండుగా అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచామన్నారు.

ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండండి

వేంపల్లె : గ్రామస్తులు ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి మండల పరిధిలోని టి.వెలమవారిపల్లె గ్రామంలో సైబర్ నేరాలు, ఫ్యాక్షన్ నివారణలపై నాటక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డేగ కళా జాగృతి నాటక బృంద కళాకారులు ఫ్యాక్షన్, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలవల్ల జరిగే అనర్థాలు, అంటరానితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు తదితర వాటిపై నాటక ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. దొంగతనాల నిర్మూలనపై గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ తిరుపాల్ నాయక్, కళాకారుల బృందం, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆధార్ కార్డులో తప్పులను సరి చేసుకోండి

సింహాద్రిపురం : సింహాద్రిపురం మండల ప్రజలు ఆధార్ కార్డులో తప్పులు ఉంటే సరి చేసుకోవాలని లేకుంటే ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారని ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సింహాద్రిపురం సచివాలయం -1, బలపనూరు సచివాలయాలలో ఆధార్ కార్డులో పూర్తి పుట్టిన తేదీ, పూర్తి అడ్రస్, సెల్ నెంబర్ లేని వారు తప్పకుండా ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలన్నారు. లేకుంటే ప్రభుత్వ పథకాలకు అనర్హులవుతారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్

కమలాపురం: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వెలికితీయడం కోసమే అన్ని పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నామని ఎంఈఓ జాఫర్ సాదిక్ తెలిపారు. ఈ నెల 28న జరిగే సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక వెన్నెల ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన పరిశీలించారు. చిన్నారులు చేసిన నమూనాలను పరిశీలించి ప్రశ్నలు అడిగారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజి, హెచ్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణకు సహకరించండి

కడప కల్చరల్ : పుష్పగిరి దివ్యక్షేత్రంలో తాము ఆ క్షేత్రం పీఠాధిపతి ఆధ్వర్యంలో చేపట్టిన గిరి ప్రదక్షిణకు భక్తులు, ప్రముఖులు సహకరించాలని జిల్లా అర్చక పురోహిత ఐక్యవేదిక అధ్యక్షులు విజయభట్టర్, జగన్మాత మారెమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు సట్టి భారతి, శ్రీ కల్యాణ సీతారామాలయం ధర్మకర్త వేణుగోపాల్ తదితరులు తెలిపారు. సోమవారం నగరంలోని బ్రాహ్మణవీదిలోగల సంస్థ కార్యాలయంలో విజయభట్టర్ విలేకరులకు ఈ వివరాలు తెలిపారు. గిరి ప్రదక్షిణ పుష్పగిరిలో 60 ఏళ్ల క్రితం ఉండేదని, ఇది పురాతన సంస్కృతిలో భాగమని, దేశంలో కేవలం రెండు చోట్ల మాత్రమే ఉందన్నారు. పీఠాధిపతి అనుమతితో ఈ సంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు తాము ధార్మిక వేత్తలతో కలిసి కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయింపజేశామన్నారు. సట్టిభారతి మాట్లాడుతూ మార్చి 1న ఉదయం 7.46 గంటలకు పుష్పగిరి ప్రదర్శనను పీఠాధిపతి పరిక్రమారంభ పేరిట ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించాలని డిప్యూటీ సీఎంతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులకు ఆహ్వానాలు అందించామని తెలిపారు. వేణుగోపాల్ మాట్లాడారు. ఈ సమావేశంలో మహోదర నాగేంద్రప్రసాద్, సత్యనారాయణగాంధీ, వరప్రసాద్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి ఆజాద్

జమ్మలమడుగు రూరల్: నేటి యువతకు స్వాతంత్య్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తి అని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీఓ కార్యాలయంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. డీవైఎఫ్‌ఐ నాయకులు సుభాష్, రాఘవ, సతీష్, సాయి పాల్గొన్నారు.

వంద శాతం ఓట్లు పోల్ కావాలి

– ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

కమలాపురం: మార్చి 13వ తేదీన జరగనున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 100 శాతం ఓట్లు పోల్ అయ్యే విధంగా మనమంతా సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల కరపత్రాలను స్థానిక నాయకులతో కలసి ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 7181 పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓట్లు ఉన్నాయని, ఓటింగ్ రోజున 100శాతం ఓట్లు పోల్ అయ్యేలా మనమంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. 100శాతం ఓట్లు వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులైన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలకే వేసేలా ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరును కలసి వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులకే ఓటు వేయాలని కోరాలన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మంచి సేవాగుణం కలిగిన అభ్యర్థులనే ఎంపిక చేశారని, వారిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గతంలో జరిగిన ఎన్నికల ఫలితాలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరిగి పునరావృతం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, మహ్మద్‌సాదిక్, మారుజోళ్ల శ్రీనివాస రెడ్డి, హిదాయత్, ఇస్మాయిల్, ఆర్‌వీఎస్‌ఆర్, గంగాధర్‌రెడ్డి, షావలి, రామసుబ్బారెడ్డి, మస్తానయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, గండి భాస్కర్, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.



కమలాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల కరపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



పులివెందుల టౌన్ : ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి



తొండూరు : రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం పట్టణంలోని పలు వార్డులలో పట్టభద్రులను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వెన్నపూస రవీంద్రారెడ్డికి వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మెన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ హఫీజుల్లా, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్, డేనియల్ బాబు, రజియ, గుల్జార్ బేగం, శ్యామలాదేవి, ఖాదర్ బాష, కో.ఆప్షన్ మెంబర్ రంగనాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రసూల్, వీరారెడ్డి, సిద్ధయ్య, చంద్రమౌళి, శ్రీరామసుబ్బయ్య, యార్వ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేముల : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకట బయపురెడ్డిలు కోరారు. సోమవారం మండలంలోని దుగ్గన్నగారిపల్లె, గుండ్లపల్లె గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వారు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ కొర్రా రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వేమ నారాయణరెడ్డి, బ్రహ్మంరెడ్డి, లక్ష్మిరెడ్డి, సాంబశివారెడ్డి, రామాంజనేయరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లె పట్టణ పరిధిలోని సచివాలయం -1 ,2, 4 వార్డులలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీలు చంద్రశేఖర్, మణిగోపాల్, భారతి, కో ఆప్షన్ సభ్యుడు అస్సానయ్య, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరాములు, మైఖేల్, రాజా, మధు, మెసేక్, బాబయ్య, బికారి, నిస్సార్ బాష, షకూర్, గణేష్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

చక్రాయపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించాలని మండల పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. సోమవారం మండల సమన్వయకర్త ఓబుళ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, ఏపీ ఆగ్రోస్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి, వైఎస్ఆర్ సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాదరావు, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ నేతలు జనార్ధనరెడ్డి, రామాంజులరెడ్డి ప్రచారం చేశారు. అద్దాలమర్రి, కుమార్లకాల్వ, కె.రాజుపల్లె, కె.ఎర్రగుడి, కల్లూరుపల్లె తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వారి వెంట ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

తొండూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జి వైఎస్ మధురెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రమైన తొండూరులో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్స్ రవీంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ విజయశంకర్, సర్పంచ్‌లు గంగయ్య, రామసుబ్బారెడ్డి, గోపాల్, ఆదర్శ ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాఘవరెడ్డి, గంగిరెడ్డి, గంగరాజు, జనార్ధన్‌రెడ్డి, బంగారు మునెయ్య, శ్రీను, రజినికాంత్‌రెడ్డి, మధు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధన

చింతకొమ్మదిన్నె: మండలంలోని తాడిగొట్ల పంచాయితీ పరిధిలోని స్పిన్నింగ్ మిల్ వద్ద నున్న చిన్న పల్లె యోగి శ్రీ నరసింహస్వామి ఆరాధన సోమవారం ఘనంగా నిర్వహించారు. పంచామృతాభిషేకం, ఆరాధన కార్యక్రమాలు, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి స్వామి వారికి పూలపాన్పు సేవ చేపట్టారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

ఆరాధన సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలకు 9 జతల ఎడ్లు పాల్గొనగా గెలుపొందిన ఎడ్లకు ఆలయ నిర్వాహకులు బహుమతులను అందజేశారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన కోలాటం ఆకట్టుకున్నది.



భక్తులను అలరించిన కోలాటం



బండలాగుతున్న ఎడ్లు

రైతుల సంక్షేమమే జగనన్న ధ్యేయం

జమ్మలమడుగు రూరల్: రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జమ్మలమడుగు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బుడ్డశనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ క్వింటాకు ప్రభుత్వ మద్దతు ధర రూ. 5335 రూపాయల ప్రకారం ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదన్నారు. ఇక్కడ దళారుల పాత్ర ఏ మాత్రం ఉండదని, ఎవరి పంటను వారు విక్రయించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలియజేశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేసు, వి. ఏ.ఏ మాధవ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతు ధరతో పప్పు శనగ కొనుగోలు చేస్తున్న ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉద్యానశాఖ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన శనగలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శనగల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. చాలా మందికి చెందిన ఉత్పత్తులు ఇంకా పంట పొలాల్లోనే ఉన్నాయని, ప్రక్రియ వేగవంతం చేస్తేనే వాటన్నింటికి కొనుగోలు చేసేందుకు వీలవుతుందన్నారు. ఇప్పటికే కొనుగోలు చేసిన శనగలను గోడౌన్లకు చేర్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు రూరల్ : రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న శనగలను పరిశీలిస్తున్న తిరుపాల్‌రెడ్డి



కమలాపురం: శనగలను పరిశీలిస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

చెన్నకేశవ స్వామికి విశేష పూజలు



శ్రీ చెన్న కేశవస్వామి ఆలయాన్ని ముస్తాబు చేసిన దృశ్యం



హోమం నిర్వహిస్తున్న పండితులు

జమ్మలమడుగు: జమ్మలమడుగు మండల పరిధిలోని ఎస్. ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ పూజలను గ్రామ పెద్దలు ఘనంగా ప్రారంభించారు. సోమవారం ఉదయం మహా గణపతి పూజ, స్వస్తిపుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, మాతృకా పూజనం, యాగశాల ప్రవేశం, అభిషేకం, విశేష అలంకరణ తదితర పూజలను వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబుచేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చారు. మంగళవారం గ్రామోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలపై ఉక్కుపాదం

– పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు

పులివెందుల టౌన్ : లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలపై ఉక్కు పాదం మోపుతామని పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకటేశులు ఆధ్వర్యంలో కన్వీనర్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుధాకర్, ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత, పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ పులివెందుల డివిజన్‌లో లింగ నిష్పత్తిలో ఆడపిల్లలు తక్కువగా నమోదయ్యారని.. డివిజనల్ స్థాయిలోని స్కాన్ సెంటర్లపై నిఘా ఉంచాలని, కచ్చితంగా పుట్టిన ప్రతి బిడ్డను నమోదు చేయాలన్నారు. పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలపై, అనుమతి లేకుండా గర్భస్రావానికి సంబంధించిన మందులు విక్రయించే మెడికల్ స్టోర్లను నిఘా పెట్టి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో రైడ్స్ సంస్థ డైరెక్టర్ త్యాగరాజు, సేవా సమితి అధ్యక్షుడు రాజు, డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ, డాక్టర్స్ పవన్‌కుమార్‌రెడ్డి, దివ్యశ్రీ, ప్రదీప్, జీవన్, లోకేష్, సీనియర్ అసిస్టెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటేశులు

అడవికి నిప్పు చట్టరీత్యా నేరం

వేంపల్లె : అడవి ప్రాంతాలకు నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని ఇడుపులపాయ గ్రామంలో అడవి ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు శాటిలేట్ ద్వారా గుర్తించి అటవీ క్షేత్రాధికారి, వారి సిబ్బందిని వెంట పెట్టుకుని మంటలను అదుపు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి ప్రాంతాలకు నిప్పు పెట్టే వ్యక్తులకు చట్టపరమైన శిక్ష వేయడం జరుగుతుందని.. అంతేకాక అడవికి నిప్పు పెట్టంవల్ల చెట్లు కనుమరుగై మానవ మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అడవికి నిప్పు పెట్టకుండా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి గుర్రప్ప, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ మధు, శివమోహన్‌రెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



అటవీ ప్రాంతంలో మంటలను అదుపు చేస్తున్న ఫారెస్ట్ రేంజ్ అధికారులు

శ్మశాన స్థల ఆక్రమణపై చర్యలు తీసుకోండి

వల్లూరు: మండల కేంద్రమైన వల్లూరులోని శ్మశాన స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని స్థానికులు తహశీల్దార్ అమరేశ్వరికి సోమవారం ఫిర్యాదు చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌ను కలిసిన వారు ఎన్నో సంవత్సరాలుగా వున్న శ్మశాన స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని , దీంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రాన్ని అందచేశారు. పరిశీలించి న్యాయం చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు పులివెందుల విద్యార్థులు



పులివెందుల టౌన్ : ఈనెల 26వ తేదీన పోరుమామిళ్లలో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో పులివెందుల విద్యార్థులు ప్రతిభ చూపారని యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమి మాస్టర్ దినేష్ తెలిపారు. సోమవారం ఆయన తెలుపుతూ జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో పులివెందులకు చెందిన లక్ష్మిరెడ్డి, ధర్మతేజారెడ్డి, చార్విత, సుజన్‌రెడ్డిలు 50, 44, 25, 18 కేజీల విభాగాలలో గోల్డ్ మెడల్, 20 కేజీల విభాగంలో సుజన్‌రెడ్డి సిల్వర్, 35 కేజీల విభాగంలో సృజయ్ శ్రీరామ్ బ్రాంజ్ మెడల్, 41 కేజీల విభాగంలో జగన్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు విశాఖ పట్టణంలో మార్చి నెల 10వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

క్విజ్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ :

పట్టణంలోని రమణప్పసత్రంబడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జనరల్ నాలెడ్జి క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించి ఆరు బృందాలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో గ్రీష్మా – అఖిల్, నాగార్జున – నితీష్‌కుమార్, ఫయాజ్ – భార్గవిలు ప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. వీరికి పులివెందులకు చెందిన ఎస్ఆర్ఐ డాక్టర్ ఆర్.శ్రీపతిరెడ్డి నగదు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.